# సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెని ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్

## తిరుపతి

**నుండి,**
ది చీఫ్ జనరల్ మేనేజర్ / ఆర్.ఎ.సి. & ఐ.పి.సి.
ఏ.పి.యస్.పి.డి.సి.ఎల్,
ప్రధాన కార్యాలయము,
డోర్. నెం. 19-13-65/A,
శ్రీనివాసపురం, తిరుపతి.

**కు,**
శ్రీ ఎస్.ఎమ్. తమీజుద్దీన్
మత్యవిలాసం వీధి
కార్వేటినగరం
కార్వేటినగరం పోస్టు & మండలం-517 582
ఫోన్ నెం. 9550409050

లేఖ.నెం.సి.జి.యమ్/ఆర్.ఎ.సి. & ఐ.పి.సి/ ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ /జియం/ఆర్.ఎ.సి / ఎఫ్.నెం. 13 /డి.నెం. 28 / 24, తేది. 10 -01-2024

ఆర్యా,

**విషయము** : 2024-2025 సంవత్సరమునకు ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ యొక్క ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలు - శ్రీ ఎస్.ఎమ్. తమీజుద్దీన్, కార్వేటినగరం వారి సూచనలు మరియు అభ్యంతరముల గురించి.

**సూచిక** : శ్రీ ఎస్.ఎమ్. తమీజుద్దీన్, కార్వేటినగరం వారి లేఖ తేది. 03-01-2024

*****

పై సూచికలో, ఆ॥సం॥ 2024-2025 నకు గౌరవ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారి వద్ద ఎపిఎస్పిడిసిఎల్ ప్రతిపాదించిన ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలపై శ్రీ ఎస్.ఎమ్. తమీజుద్దీన్, కార్వేటినగరం వారు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారికి పంపిన సూచనలు మరియు అభ్యంతరాలను పరిశీలించిన మీదట ఈ క్రింది విధముగా సమాధానములు డిస్కం పరిధిలో పొందుపరచడమైనది.

సర్,

1) గత 3 నెలలుగా సుమారూగా ఎపిఎస్పిడిసిఎల్ వారి డిమాండ్ నోటీసులు చిత్రవిచిత్రంగా కన్పిస్తున్నది. బిల్లు పీరియడ్ క్రింద 24 కాలమ్స్ చూపించియున్నారు. ఫిక్సిడ్ చార్జీల రూపంలో, కస్టమర్ చార్జీల రూపంలో, ఎలక్ట్రిసిటీ డ్యూటి రూపంలో, ఎఫ్.పి.పి.సి.ఎ. (2021- ), ఎఫ్.పి.పి.సి.ఎ. (2023- ) రూపంలో, ట్రూ అప్ చార్జీల రూపంలో ఇలా రకరకాలుగా పేర్లు పెట్టి వినియోదారున్ని నిలువుదోపిడి చేస్తున్నట్లు కన్పిస్తుంది గానీ " వినియోగించిన విద్యుత్‌కు స్లాబ్ ప్రకారం బిల్లు చెల్లించడం" అనే విషయం మీద శ్రద్ధ కన్నా మిగతా వాటివై ఎక్కువ శ్రద్ధ పెట్టినట్లు తెలుస్తున్నది. ముందుగానే మా అగ్రిమెంటులో ఈ విధమైన సంతకాలు మీరు తీసుకొంటున్నారా? విషయాలు మాకు తెలుపకనే మా సమ్మతిని మీకు ఎలా ఊహిస్తారు? తమిళనాడు రాష్ట్రంలో చాలా చక్కటి బిల్లింగ్ వ్యవస్థ కలదు. మీరు కమీటీని పంపి తమిళనాడు రాష్ట్రంలో గల బిల్లింగ్ వ్యవస్థను పరిశీలించి మంచిగా వుంటే ఆవిధమైన వ్యవస్థను ప్రవేశ పెట్టగలరు.

జ)

- ఫిక్స్‌డ్ చార్జీలు అనునవి పంపిణీ నెట్‌వర్క్, ప్రసార వ్యవస్థ మరియు విద్యుదుత్పాదన కేంద్రాలకు చెల్లించు స్థిర చార్జీలలో కొంత భాగాన్ని రికవరీ చేసుకొనుటకు విధించడం జరుగుచున్నది.
- ఎలక్ట్రిసిటీ డ్యూటీ అనునది విద్యుత్ వినియోగముపై రాష్ట్ర ప్రభుత్వమునకు చెల్లించవలసిన సుంకము.
- ఎఫ్‌పిపిసిఎ (2021) అనునది ఆర్థిక సంవత్సరము 2021-22లో ఆమోదిత మరియు వాస్తవ విద్యుత్ కొనుగోలు ఖర్చు యొక్క వ్యత్యాసమును రికవరీ చేసుకొనుటకు విధించడం జరుగుచున్నది.
- ఎఫ్‌పిపిసిఎ (2023) అనునది ఆర్థిక సంవత్సరము 2023లో ఆమోదిత మరియు వాస్తవ విద్యుత్ కొనుగోలు ఖర్చులో వ్యత్యాము్ను 40 పైసల వరకు రికవరీ కొరకు విధించడం జరుగుచున్నది.
- ట్రూ అప్ చార్జీలు అనునవి ఆర్థిక సంవత్సరము 2014-15 నుండి 2018-19 వరకు పంపిణీ ఖర్చు ( నిర్వహణ ఖర్చు, తరుగుదల, మూలధన ప్రతిఫలము తదితరాలు) యొక్క ఆమోదిత మరియు వాస్తవముల వ్యత్యాసము యొక్క రికవరీ కొరకు విధించడం జరుగుచున్నది.

పైన తెలిపిన చార్జీలు గౌరవ కమీషన్ వారి ఉత్తర్వులు మరియు ప్రభుత్వ చట్టముల ప్రకారము విధించడం జరుగుచున్నది.

వినియోగదారుల ఒప్పంద పత్రములో కమీషన్ వారి ఆమోదముతో నిర్ణయింపబడు సర్ చార్జీలు, ఎనర్జీ చార్జీలు మరయు ఇతర చార్జీలు ఒప్పంద తేదీ నుంచి చెల్లించుటకు బద్ధుడనై ఉంటానను నిబంధన ఉన్నది.

2) బహిరంగ విచారణ / వీడియో సమావేశంలో నా అభ్యంతరములు తెలియచేయడానికి పుత్తూరు డి. ఇ. కార్యాలయమున 29-01-2024 తేదీ నాకు 5 నిమిషాలు సమయం కేటాయించగలరని కోరుతున్నాను.

జ) ఇది గౌరవ కమీషన్ పరిధిలోని అంశము. గౌరవ కమీషన్ వారు ఆ॥సం॥ 2024-25నకు విద్యుచ్ఛక్తి ధరలపై బహిరంగ విచారణకు ముందుగా మీ అభ్యర్థనను పరిశీలించి మీరు హాజరు కావలసిన తేది మరియు డివిజన్ ఆఫీస్ వివరములను ఎపిఇఆర్‌సి వెబ్‌సైట్ నందు పొందుపరుస్తారు.

**చీఫ్ జనరల్ మేనేజర్ / ఆర్.ఎ.సి. & ఐ.పి.సి.**

**దీని నకలు క్రిందివారికి పంపడమైనది :**

1. **దీ సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (APERC), 11-4-660, 4 వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, హైదరాబాదు**

O/C

DESPATCHED
DATE 10/1